**పొగాకు లద్దె పురుగు నివారణ:** గ్రుడ్ల సముదాయాలను మరియు పిల్ల పురుగులను ఏరి నాశనం చేయాలి.

జల్లెడగా మారిన ఆకులను లద్దె పురుగులతో సహా ఏరి నాశనం చేయాలి.

ఎకరానికి 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.

తొలి దశలలోని లద్దెపురుగుల నివారణకు వేపనూనె 5 మి.లీ. లేదా క్లోరోఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పెరిగిన లద్దె పురుగులను విషపు ఎరలతో అరికట్టవచ్చును.


దాసరి పురుగు


లద్దె పురుగు లార్వా


కాయతొలుచు పురుగు

**విషపు ఎరను తయారు చేసే విధానం:** తవుడు 10 కి. గ్రా. బెల్లం 1కిలో, మోనోక్రోటోఫాస్ ఒక లీటరు 10 లీటర్ల నీటిలో కలిపి ఉండలుగా తయారు చేసి ఒక హెక్టారులో అక్కడక్కడ సాయంకాలం మొక్కల మొదళ్ళలో పెట్టినట్లయితే లద్దె పురుగులు తిని నశిస్తాయి.

**రసం పీల్చు పురుగుల నివారణ :** వీటిలో ముఖ్యమైనవి పచ్చదోమ, తెల్లదోమ మరియు తామర పురుగులు. డైమిథోయేట్ (రోగార్) 2 మి.లీ/లీటరు లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చును.

**కాయతొలుచు పురుగు నివారణ :** గెలలోని కాయలు లేతదశలో ఉన్నప్పుడు ఆశించి నష్టపరుస్తాయి. క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చును.

**ఆముదము ఎండు / వడలు తెగులు నివారణ చర్యలు:** పంట మార్పిడి పద్ధతిని కనీసం 2 - 3 సంవత్సరాలు పాటించాలి. ఇందుకుగాను సజ్జలేక జొన్న పంటను విత్తుకోవచ్చును. అంతర పంటగా కంది వేయడము ద్వారా తెగులు ఉధృతిని తగ్గించవచ్చు. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

తెగులును తట్టుకోనే డి.సి.యస్-9, హరిత, 48-1, డిసిఎస్-107, డిసిహెచ్-177 మరియు డిసిహెచ్-519 వంగడాల విత్తనాలను వాడాలి మరియు కిలో విత్తనానికి 3 గ్రాముల థైరమ్ లేదా 2 గ్రాముల కార్బన్డైజిమ్‌తో శుద్ధి చేయాలి. పొలంలో నీరు నిలవకుండా జాగ్రత్త పడాలి.

**ఆకు మచ్చ తెగులు నివారణ:** దీని నివారణకు మాంకోజెబ్ 3గ్రా/లీ. నీటిలో పిచికారి చేయాలి.

**నల్ల మచ్చ నివారణ :** ఈ తెగులు నివారణకు 2.5గ్రా/10లీ. నీటిలో, స్ట్రెప్టోసైక్లిన్, పోషామైసిన్ లేక కాపర్ ఆక్సిక్లోరైడు 3 గ్రా/లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**బూజు లేక కాయకుళ్ళు తెగులు నివారణ:** వాతావరణ హెచ్చరిక ననుసరించి వర్షానికి కనీసం 6 గంటల ముందు కార్బన్డైజిమ్ (బావిస్టన్) గాని టాప్సిన్ యం-1 అనే మందును గాని 1 గ్రాము లీటరు నీటికి కలిపి ముఖ్యంగా గెలపై పిచికారి చేసి ఈ తెగులు ఉధృతిని అరికట్టుకోవచ్చును.

వర్షాలు తగ్గగానే రెండవ విడత కార్బన్డైజిమ్‌ను పైన తెలిపిన విధంగా పిచికారి చేయాలి.

వ్యాధి సోకిన గెలలను కోసి నాశనము చేసి నేలలో తేమ ఉన్న యెడల 25 కిలోల యూరియాను హెక్టారుకు వేసినట్లయితే మళ్ళీ పంగలు వచ్చి నష్టపోయిన దానిలో సగానికి పైన దిగుబడి రాగలదు.

విత్తనం వేసేటప్పుడు ఎడంగా 90 సెం.మీ × 90 సెం. మీ విత్తుకున్నట్లయితే బూజు తెగులు ఎక్కువగా రాదు.


బూజు తెగులు


ఎండు తెగులు

**పంటకోత:** 95 నుండి 110 రోజులకు మొదటి గెల కోతకు వస్తుంది. దాదాపు 3 కోతలు మెట్టలో, నీటి తడుల క్రింద దాదాపు 6 కోతలు ఉండగలవు. నూర్పిడి యంత్రము ద్వారా గాని లేక చెక్కపలకలచే కొట్టి తూర్పార పట్టి గింజలను వేరుచేసి గోనెసంచులలో నిలువచేసి, ధర పలికినప్పుడు అమ్మి లాభాలను పొందవచ్చును.


సంకలనము :

సి. శారద, యం. పద్మయ్య, జి. సురేష్, జి.డి.ఎస్. కుమార్, పి. దురైమురుగన్, యం. శాంతలక్ష్మి, సి. లావణ్య, ఎ.జె. ప్రభాకరన్



भाकृअनुप ICAR

हर कदम, हर डगर

किसानों का हमसफर

भारतीय कृषि अनुसंधान परिषद

Agrisearch with a human touch




# ఆముదము యాజమాన్య పద్ధతులు




1977

ति अनु नि DOR

నూనెగింజల పరిశోధనా సంచాలనాలయము

(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)

రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030

ఫోన్ : +91(040) 24015222, 24598170

Website: www.dor-icar.org.in

# ఆముదము

ఆముదము ముఖ్యమైన నూనె గింజల పంటలలో ఒకటి. ఆముదము విత్తనాలలో 40-55% చమురు కలిగి, నూనె గింజలలో అత్యధిక నూనె శాతం కలిగి ఉంటుంది. భారతదేశం ఆముదం ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామి. ప్రపంచంలోని ఆముదం నూనె అవసరాలలో మన దేశం నుంచే 90% సరఫరా జరుగుతున్నది. 2012-13 సంవత్సరములో మన దేశంలో 1.3 మిలియన్ల హెక్టార్లలలో పంటను వేసి దాదాపు 2.2 మిలియన్ టన్నుల ఉత్పత్తిని మరియు హెక్టారుకు 1653 కిలోలు ఉత్పాదకతను సాధించినాము. మన దేశంలో గుజరాత్, రాజస్థాన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఆముదము పంట ప్రధానంగా సాగు చేయబడుతున్నది. కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్రలలో మితంగా సాగులో ఉన్నది. ఈ పంటను గుజరాత్, రాజస్థాన్‌లలో నీటి క్రింద సాగుచేయగా, మిగిలిన రాష్ట్రాలలో దాదాపు వర్షాధారపు పంటగా సాగు చేయబడుతున్నది. ఆముదము పంట తక్కువ ఉష్ణోగ్రతలు అనగా 20-27$^0$c మరియు తక్కువ తేమ కలిగిన ప్రాంతాలలో మంచి దిగుబడులు ఇస్తుంది.

**నేలలు:** ఆముదము పంటను అన్ని రకాల నేలలందు సాగుచేయవచ్చును. నీరు బాగా ఇంకిపోయే నేలలు అనుకూలమైనవి. మన దేశంలోని ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలలో తేలికపాటి ఒండ్రు నేలల్లో కూడ ఆముదము సాగు చేయబడుచున్నది.

**నేల తయారి:** వేసవిలో రెండు లేక మూడు సార్లు దుక్కి దున్ని గుంటకతో చదును చేయాలి. తొలకరి వర్షాలకు వెంటనే నేలను దున్నుకోవాలి. వర్షం తరువాత గుంటకను రెండు లేక మూడు సార్లు తోలి చదును చేయాలి.

**విత్తు దూరము:**

**వర్షాధారము :** 90 x 60 సెం. మీ.

90 x 90 సెం. మీ.

**సాగు నీటి క్రింద :** 120 x 60 సెం. మీ.

120 x 90 సెం. మీ.

**విత్తన మోతాదు:**

**రకాలు :** 7 కిలోలు / హెక్టారుకు

**హైబ్రిడ్స్ :** 5 కిలోలు / హెక్టారుకు

**విత్తన శుద్ధి:** కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ లేదా 2 గ్రాముల కార్బన్డైజిమ్ మందుతో విత్తన శుద్ధి చేసినచో విత్తనం నుండి సంక్రమించు మొలక ఆకులు మాడడము మరియు కొరివి లేక ఎండు తెగులును నివారించవచ్చును.

**పంట కాలము :** 120 నుండి 240 రోజులు

**వంగడాలు**

| రాష్ట్రం | అనువైన రాకాలు / హైబ్రిడ్స్ | |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | రకాలు: | డిసిఎస్ - 107, 48-1 (జ్వాల), క్రాంతి, హరిత |
| | హైబ్రిడ్స్ : | జిసిహెచ్ - 4, డిసిహెచ్ - 519, డిసిహెచ్ - 177, పిసిహెచ్ - 111, జిసిహెచ్ - 7 |
| గుజరాత్ | రకాలు: | 48 - 1, జిసి - 3 |
| | హైబ్రిడ్స్ : | జిసిహెచ్ - 4, జిసిహెచ్ - 5, డిసిహెచ్ - 519, జిసిహెచ్ - 7 |
| రాజస్థాన్ | రకాలు : | డిసిఎస్ - 107, 48 - 1 (జ్వాల) |
| | హైబ్రిడ్స్ : | జిసిహెచ్ - 4, ఆర్‌హెచ్‌సి - 1, డిసిహెచ్ - 177, డిసిహెచ్ - 519 |
| తమిళనాడు | రకాలు : | టిఎంవి - 5, టి ఎం వి - 6, కో - 1, 48 - 1 |
| | హైబ్రిడ్స్ : | జిసిహెచ్ - 4, డిసిహెచ్ - 177, డిసిహెచ్ - 519, వైఆర్‌సిహెచ్ - 1 |
| ఇతరములు | రకాలు : | డిసిఎస్ - 107, 48 -1 |
| | హైబ్రిడ్స్ : | జిసిహెచ్ - 4, డిసిహెచ్ - 177, డిసిహెచ్ - 519 |

**ఎరువుల యాజమాన్యము :** సమతుల్య పోషకాల కొరకు, మట్టి పరీక్షల విలువ ఆధారంగా తగినంత మోతాదులో ఎరువులను వాడవలెను. విత్తుటకు రెండు లేక మూడు వారాల ముందు హెక్టారుకు 5 నుండి 10 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు వేయుట మంచిది.

అధిక నూనె దిగుబడి కొరకు హెక్టారుకు 20కిలోల గంధకముతో పాటు వర్షాధార పంటకు 40-60, 15-60, 15-30 కిలోల NPK మరియు నీటి సాగు పంటకు 80-120, 30-60, 30 కిలోల NPK హెక్టారుకు వాడవలెను. సూక్ష్మపోషకాలైన జింక్ మరియు ఇనుము తక్కువగా ఉన్న నేలలో 10 కిలోల జింక్ సల్ఫేట్ మరియు 30 కిలోల ఫెర్రస్ సల్ఫేట్ వాడవలెను.

**నీటి యాజమాన్యము:** ఆముదము పంట నీటి పారుదలకు చక్కగా స్పందించును. సుదీర్ఘమైన పొడి వాతావరణంలో మొదటి గెల దశ లేక రెండోగెల మొదటిలో ఒకసారి నీరు అందించిన యెడల అధిక దిగుబడి వచ్చి లాభం చేకూరును. నేల స్వభావాన్ని బట్టి నీటి తడులను 10-15 రోజుల వ్యవధిలో పెట్టాలి.

**కలుపు మరియు అంతర కృషి:** పంట మొదటి దశలో కలుపు మొక్కల వలన ఎక్కువగా నష్టపోతుంది. కాబట్టి విత్తిన 20 రోజుల వ్యవధిలో చేతితో కలుపు తీసి, 40 రోజులలోపు రెండు లేదా మూడు సార్లు గుంటక తోలాలి. కూలీలు దొరకని చోట్ల అలాక్లోర్ 2.5 లీ./హె. గాని ఫ్లూక్లోరలిన్ లేక ట్రైఫ్లురలిన్ 2 లీ./హెక్టరుకు విత్తనము విత్తిన మరుసటి రోజు నేల తడిచే విధంగా పిచికారి చేసి కలుపు నివారించవచ్చును.

**అంతర పంటగా అముదము:** ఆముదాన్ని వివిధ పంటలలో అంతర పంటగా వేసుకోవచ్చును.

ఆముదము + కంది (1 : 1), ఆముదము + బొబ్బర్లు (1 : 2)

ఆముదము + మినుము (1 : 2), ఆముదము + పెసర (1 : 2)

ఆముదము + గోకర (1 : 2), ఆముదము + వేరుశనగ (1: 5)

ఆముదము + పసుపు / అల్లం (1: 5), ఆముదము + మిరప (1: 8)



**సస్యరక్షణ :** ఆముదము పంటను ఆశించు కీటకాలలో ఎర్ర గొంగళి పురుగు, దాసరి పురుగు/నామాల పురుగు, పొగాకు లద్దె పురుగు మరియు రసం పీల్చు పురుగులు, తెగుళ్ళల్లో ఎండురోగము, బూజు రోగము ముఖ్యమైనవి.

**ఎర్ర గొంగళి పురుగు నివారణ:** జిల్లేడు, లొట్టపీచు, వెంపలి మరియు అడవి ఆముదం ఆకులను / కొమ్మలను పొలంలో అక్కడక్కడ వేసి ఆకర్షించబడిన పురుగులను ఏరి నాశనం చేయాలి.

పొలం చుట్టు లోతైన నాగటి చాలును తీసి దానిలో మిథైల్ పెరాధియాన్ లేదా ఎకలాక్స్ పొడిమందులను 1కిలో ను 5 కిలోల ఇసుకతో కలిపి వేయటం వల్ల వలస పురుగుల ఉధృతి తగ్గుతుంది.

ఎదిగిన పురుగుల నివారణకు వేపనూనె 5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**దాసరి పురుగు / నామాల పురుగు నివారణ:** పరాన్న జీవులు (అడ్డశిల) తక్కువగా ఉన్నప్పుడు కార్బరిల్ 50 శాతం పొడి మందును 3 గ్రా లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. మందును ఒక లీటరు నీటికి కలిపి ఆకు అడుగు బాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.

సెప్టెంబర్ మరియు అక్టోబర్ మాసాల్లో ఎకరానికి 10 పంగల కర్రలను పక్షులు వాలుటకు వీలుగా నాటు కొన్నట్లయితే పొలంలోకి పక్షులు వచ్చి పురుగులను ఏరి తింటాయి.